

దండుపల్లిలో కాంగ్రెస్ నాయకుడికి బీఆర్ఎస్ కండువా కప్పుతున్న జడ్పీ చైర్‌పర్సన్ హేమలతాశేఖర్‌గౌడ్

# సీఎం కేసీఆర్‌తోనే అభివృద్ధి

- మెదక్ జడ్పీ చైర్‌పర్సన్ హేమలతాశేఖర్‌గౌడ్
- బీఆర్ఎస్‌లో చేరిన కాంగ్రెస్ నాయకుడు రావెల్లి కృష్ణ

మనోహరాబాద్, అక్టోబర్ 27 : సీఎం కేసీఆర్‌తోనే గ్రామాల అభివృద్ధి సాధ్యమని మెదక్ జడ్పీ చైర్‌పర్సన్ హేమలతాశేఖర్‌గౌడ్ అన్నారు. మనోహరాబాద్ మండలం దండుపల్లిలో ఇంటింటి ప్రచారాన్ని శుక్రవారం నిర్వహించారు. ఈ సందర్భంగా బీఆర్ఎస్ ప్రభుత్వ సంక్షేమ పథకాలు, చేసిన అభివృద్ధి పనులను వివరించారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ నాయ కుడు రావెల్లి కృష్ణ బీఆర్ఎస్‌లో చేరారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు మహేశ్ ముదిరాజ్, పీఏసీఎస్ చైర్మన్ బాలకృష్ణారెడ్డి, సీఎం కేసీఆర్ సేవాదళ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మహిపాల్‌రెడ్డి, రైతుబంధు మం డల కోఆర్డినేటర్ సుధాకర్‌రెడ్డి, వైస్ ఎంపీపీ విఠల్‌రెడ్డి, ముదిరాజ్ నాయ కుడు చంద్రశేఖర్, నేతలు కుమార్, ప్రభాకర్‌రెడ్డి, భిక్షపతి, జావీద్‌పాషా, నరేందర్‌గౌడ్, సాయిరాంగౌడ్, ఉప సర్పంచ్‌లు మహేందర్‌గౌడ్, ధర్మేందర్, రేణుకుమార్, ఆత్మ కమిటీ డైరెక్టర్లు రాహుల్‌రెడ్డి, భిక్షపతి ఉన్నారు.



సంగారెడ్డిలో మాట్లాడుతున్న టీఎస్ఎండీసీ చైర్మన్ ఎర్రోళ్ల శ్రీనివాస్

# కాంగ్రెస్‌కు ఓట్లేస్తే కష్టాలు

- ప్రతిపక్షాలకు డిపాజిట్లు కూడా రావు
- సంగారెడ్డి బీఆర్ఎస్ అభ్యర్థి చింతా ప్రభాకర్ విజయం తథ్యం
- టీఎస్ఎండీసీ చైర్మన్ ఎర్రోళ్ల శ్రీనివాస్

సంగారెడ్డి, అక్టోబర్ 27 : అన్నదాతలను రైతుబంధు రాకుండా అడ్డుపడుతున్న కాంగ్రెస్ పార్టీని ప్రజలు బొందపెట్టాలని టీఎస్ఎండీసీ చైర్మన్ ఎర్రోళ్ల శ్రీనివాస్ పేర్కొన్నారు. శుక్రవారం సంగారెడ్డి పట్టణంలోని క్యాంపు కార్యాలయంలో బీఆర్ఎస్ నాయకులతో కలిసి మాట్లాడారు. ఈ సందర్భంగా చైర్మన్ శ్రీనివాస్ మాట్లాడుతూ సీఎం కేసీఆర్ మాటతోపాటు మంత్రి హరీశ్‌రావు ఆదేశాలను బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు జవదాటరని, వారు చెప్పిన విధంగా పార్టీ అభ్యర్థుల విజయానికి కృషి చేస్తారన్నారు. 6 పథకాలతో కర్ణాటక ప్రజలను మోసం చేసి గెలిచిన కాంగ్రెస్ పార్టీ ఇప్పుడు అక్కడ ఏం జరుగుతుందో తెలంగాణ ప్రజలు గమనించాలని, కాంగ్రెస్‌కు ఓట్లు వేయొద్దని అక్కడి ప్రజలు ప్రచారం చేస్తున్నారని వివరించారు. ఈసారి ఎన్నికల్లో ప్రతిపక్ష పార్టీలకు డిపాజిట్లు కూడా రావన్నారు. కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే జగ్గారెడ్డి సంగారెడ్డి నియోజకవర్గ ప్రజల సమస్యలు తెలుసుకున్న పాపానా పోలేదన్నారు. గెలిచినప్పటి నుంచి హైదరాబాద్‌కే పరిమితమై.. ఎన్నికలు రాగానే ఓట్లు అడగడానికి వస్తున్నరని మండిపడ్డారు. సాగుకు 3 గంటల కరెంటు చాలని మాట్లాడిన రేవంత్‌రెడ్డి, అన్నదాతలకు రైతుబంధు అవసరం లేదన్నా ఉత్తమ్‌కుమార్‌రెడ్డి అసలు స్వరూ పం ప్రజలకు తెలిసిందన్నారు. రైతు వ్యతిరేక కాంగ్రెస్ పార్టీకి ఓట్లు ఎందుకు వేయాలని టీఎస్ఎండీసీ చైర్మన్ ఎర్రోళ్ల శ్రీనివాస్ నిలదీశారు. బీఆర్ఎస్ అభ్యర్థి ఓడినా ప్రజల మధ్యనే ఉంటూ సమస్యలు పరిష్కస్తున్న చింతా ప్రభాకర్‌ను భారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు.

### రైతు సంక్షేమానికి రూ.1.85 లక్షల కోట్లు

సీఎం కేసీఆర్ తెలంగాణ రైతుల సంక్షేమానికి రూ.1.85 లక్షల కోట్లు ఖర్చు చేశారన్నారు. రైతు బాగుపడొద్దని కాంగ్రెస్ నైజమని, ఓట్లు అడిగే నైతిక హక్కు కాంగ్రెస్‌కు లేదన్నారు. రైతుబంధుతో 69లక్షల మంది రైతులకు రూ.72.972 కోట్ల ఆర్థికసాయం అందిందన్నారు. రైతుభీమాలో లక్షా11వేల మందికి రూ.6.480 కోట్లను ప్రభుత్వం ఇచ్చిందన్నారు. రైతులకు రూ.30.391వేల కోట్లు రుణమాఫీ చేసిందని, పవర్ సబ్సిడీగా రూ.61వేల కోట్లు మంజూరు చేసిందన్నారు. మైక్రో ఇరిగేషన్‌లో రూ.2.237వేల కోట్లను ప్రభుత్వం ఖర్చు చేసిందని, రైతు సంక్షేమానికి రూ.11.401వేల కోట్లను మంజూరు చేసిన ఘనత సీఎం కేసీఆర్‌కే దక్కిందన్నారు. రైతాంగం అభివృద్ధికి రూ.1,85, 972లక్షల కోట్లు ప్రభుత్వం ఖర్చు చేసిందన్నారు. 3 గంటల కరెం టు ఇచ్చే కాంగ్రెస్ కావాలా? 24గంటల కరెంటు ఇచ్చే బీఆర్ఎస్ కావాలా అనే విషయాన్ని ప్రజలు ఆలోచించుకోవాలని ఎర్రోళ్ల శ్రీనివాస్ సూచించారు.

### చింతా ప్రభాకర్‌నుగెలిపిస్తాం..
### - బీఆర్ఎస్ కన్వీనర్ పట్నం మాణిక్యం

బీఆర్ఎస్ అభ్యర్థి చింతా ప్రభాకర్‌ను గెలిపించడానికి నాయకులతో సమన్వంతో పనిచేసి గెలిపిస్తామ ని బీఆర్ఎస్ కన్వీనర్ పట్నం మాణిక్యం అన్నారు. పార్టీ అధిష్టానం నిర్ణయించిన అభ్యర్థిని గెలిపించడానికి కృషి చేస్తానన్నారు. సీఎంగా కేసీఆర్‌ను, ప్రభాకర్ అన్నను ఎమ్మెల్యేగా గెలిపించడానికి ప్రతి కార్యకర్త సైనికుడిలా పని చేయాలని పిలుపునిచ్చారు. సమావేశంలో టీఎన్జీవో మాజీ రాష్ట్ర అధ్యక్షుడు రాజేందర్, కొండాపూర్ ఎంపీపీ మనోజ్‌రెడ్డి, బీఆర్ఎస్ పట్టణాధ్యక్షుడు ఆర్.వెంకటేశ్వర్లు, నాయకులు విజయేందర్‌రెడ్డి, మోహన్, ఆత్మకూర్ నగేశ్, మల్లేశం, ఏసయ్య, రఘునాథ్ రెడ్డి, ఆకుల దేవేందర్, జలేందర్‌రావు ఉన్నారు.

# టికెట్లు అమ్ముకునే వాళ్లు రాష్ట్రాన్ని పాలిస్తారా?

- సీఎం కేసీఆర్ తెలంగాణను అన్ని రంగాల్లో అభివృద్ధి చేశారు
- కార్యకర్తలను కంటికి రెప్పలా కాపాడుకుంటా
- ఎమ్మెల్యే పద్మాదేవేందర్‌రెడ్డి
- మైనంపల్లి స్వగ్రామంలో ఎంపీటీసీ, యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షుడు చేరిక
- కాంగ్రెస్, బీజేపీలో నుంచి బీఆర్ఎస్‌లో 400 మంది చేరిక



ఎమ్మెల్యే పద్మాదేవేందర్‌రెడ్డి సమక్షంలో బీఆర్ఎస్‌లో చేరుతున్న కాంగ్రెస్, బీజేపీ నాయకులు

చిన్నశంకరంపేట, అక్టోబర్ 27 : టికెట్లు అమ్ముకునే టీపీసీసీ అధ్యక్షుడు రేవంత్‌రెడ్డి ఈ రాష్ట్రాన్ని ఎలా పరిపాలిస్తారని బీఆర్ఎస్ మెదక్ జిల్లా అధ్యక్షురాలు, ఎమ్మెల్యే పద్మాదేవేందర్‌రెడ్డి ప్రశ్నించారు. మల్కాజిగిరి ఎమ్మెల్యే మైనంపల్లి హనుమంతరావు స్వగ్రామం చిన్నశంకరంపేట మండలం కొర్విపల్లికి చెందిన అంబాజీపేట ఎంపీటీసీ జయమ్మ, యూత్ కాంగ్రెస్ మండలాధ్యక్షుడు ఉదయ్‌తోపాటు చందంపేట, కొర్విపల్లి, శేరిపల్లి గ్రామాలకు చెందిన కాంగ్రెస్, బీజేపీ కార్యకర్తలు బీఆర్ఎస్ చేరారు. బీఆర్ఎస్‌లో చేరినవారికి ఎమ్మెల్యే గులాబీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ సీఎం అభ్యర్థిని ఎంచుకోలేని కాంగ్రెస్ పార్టీ రేపు రాష్ట్రాన్ని ఎలా పాలిస్తుందని? ప్రశ్నించారు. కాంగ్రెస్ అధికారంలో ఉన్న రాష్ట్రాల్లో రైతుబంధు, రైతుబీమా, కల్యాణలక్ష్మి పథకాలను ఎందుకు అమలు చేస్తలేదన్నారు. కాంగ్రెస్, బీజేపీ నాయకులు చెప్పే మోసపూరిత మాటలకు మోసపోవద్దన్నారు. మెదక్ ఎమ్మెల్యేగా ఉన్నప్పుడు మైనంపల్లి హనుమంతరావు నియోజకవర్గంలో ఎలాంటి అభివృద్ధి చేశారని ప్రశ్నించారు. ఎన్నికల ముందు సామాజిక సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని చెబితే ప్రజలు ఎలా ఓట్లు వేస్తారన్నారు. మెదక్ నియోజకవర్గ కాంగ్రెస్ అభ్యర్థి అల్లర్లు సృష్టించే ప్రయత్నం చేస్తున్నారని ఆరోపించారు. అల్లర్లు సృష్టిస్తే సహించేది లేదని హెచ్చరించారు. జై తెలంగాణ అన్న అభ్యర్థికి ఓట్లు వేస్తారా? నై తెలంగాణ అన్న మైనంపల్లికి ఓట్లు వేస్తారో ప్రజ లు ఆలోచించుకుని, ఓటేయాలని సూచించారు. ఇతర పార్టీల నుంచి వచ్చిన నాయకులు, కార్యకర్తలను కంటికి రెప్పలా కాపాడుకుంటానని హామీ ఇచ్చారు. సీఎం కేసీఆర్ నాయకత్వాన్ని బలపరు స్తూ కారు గుర్తుకు ఓటేసి, అత్యధిక మెజార్టీతో గెలిపించాలని విజ్ఞప్తి చేశారు. గాంధీభవన్‌కు తాళం వేసే పరిస్థితిని టీపీసీసీ అధ్యక్షుడు రేవంత్‌రెడ్డి తీసుకొస్తున్నారని బీఆర్ఎస్ మెదక్ నియోజకవర్గ ఇన్‌చార్జి కంఠారెడ్డి తిరుపతిరెడ్డి అన్నా రు. కాంగ్రెస్‌లో కష్టపడిన నేతలు, కార్యకర్తలకు గుర్తింపు లేదన్నారు. మెదక్ నియోజకవర్గం నుంచి కాంగ్రెస్ సభ్యత్వం లేని వ్యక్తులకు మూడుసార్లు టికెట్ ఇచ్చిందన్నారు. ఎమ్మెల్యే పద్మాదేవేందర్‌రెడ్డి ని అత్యధిక మెజార్టీతో గెలిపించాలని కోరారు.

సమావేశంలో ఇఫ్కో డైరెక్టర్ దేవేందర్‌రెడ్డి, రైతుబంధు మండలాధ్యక్షుడు లక్ష్మారెడ్డి, బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు రాజు, మాజీ జడ్పీటీసీ సీహెచ్ రమణ, ఇన్‌చార్జి రమేశ్‌గౌడ్, సర్పంచ్‌ల ఫోరం మండలాధ్యక్షుడు పూలపల్లి యాదగిరి యాదవ్, సర్పంచ్‌లు శ్రీనివాస్‌రెడ్డి, లక్ష్మణ్, ఎంపీటీసీలు యాదగిరి, జయమ్మ, సింగిల్ విండో చైర్మన్ అంజిరెడ్డి, శ్రీనివాస్‌రెడ్డి, నేతలు కుమార్‌గౌడ్, రవీందర్‌రెడ్డి, సుధాకర్, సత్యనారాయణరెడ్డి, హేమావెంకటేశం, దుర్గాపతి, సర్పంచ్‌లు, ఎంపీటీసీలు, మైనంపల్లి రాధాకృష్ణన్‌రావు, రమేశ్‌చంద్రరావు, సింగిల్ విండో చైర్మన్లు తదితరులు పాల్గొన్నారు.

## జోరుగా బీఆర్ఎస్‌లో చేరికలు

మెదక్ అర్బన్, అక్టోబర్ 27 : హవేళీఘనపూర్ మండల పరిధిలోని సర్దన గ్రామానికి చెందిన కాంగ్రెస్, బీజేపీ నాయకులు సుమారు వంద మంది మెదక్ ఎమ్మెల్యే పద్మాదేవేందర్‌రెడ్డి సమక్షంలో బీఆర్ఎస్‌లో చేరారు. వీరికి ఎమ్మెల్యే గులాబీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా బీఆర్ఎస్‌లో చేరినవారు మాట్లాడుతూ.. పద్మాదేవేందర్‌రెడ్డి మరోసారి ఎమ్మెల్యే గెలుస్తారన్నారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ ఎన్నికల ఇన్‌చార్జి తిరుపతిరెడ్డి, హవేళీఘనపూర్ ఎంపీపీ శేరి నారాయణరెడ్డి తదితరులు ఉన్నారు.



మెదక్ ఎమ్మెల్యే పద్మాదేవేందర్‌రెడ్డి సమక్షంలో బీఆర్ఎస్‌లో చేరిన హవేళీఘనపూర్ మండలం సర్దన గ్రామానికి చెందిన కాంగ్రెస్, బీజేపీ నాయకులు

# కలిసికట్టుగా పని చేస్తాం

**సునీతారెడ్డిని భారీ మెజార్టీతో గెలిపిస్తా ■ నర్సాపూర్ ఎమ్మెల్యే మదన్‌రెడ్డి**

- రేపు మంత్రి హరీశ్‌రావుతో బీఆర్ఎస్ కార్యకర్తల సమావేశం
- పార్టీ బాధ్యతను నెరవేరుస్తా
- ఎమ్మెల్యే చిలుముల మదన్‌రెడ్డి
- కార్యకర్తలను సమన్వయం చేసుకుంటూ ప్రచారానికి వెళ్తాం
- బీఆర్ఎస్ అభ్యర్థి సునీతాలక్ష్మారెడ్డి



నర్సాపూర్‌లో మాట్లాడుతున్న ఎమ్మెల్యే మదన్‌రెడ్డి, బీఆర్ఎస్ అభ్యర్థి సునీతారెడ్డి

నర్సాపూర్, అక్టోబర్ 27 : అసెంబ్లీ ఎన్నికల్లో బీఆర్ఎస్ అభ్యర్థి సునీతాలక్ష్మారెడ్డిని భారీ మెజార్టీతో గెలిపిస్తామని ఎమ్మెల్యే మదన్‌రెడ్డి అన్నారు. శుక్రవారం నర్సాపూర్ పట్టణంలోని సాయికృష్ణ గార్డెన్‌లో బీఆర్ఎస్ నియోజకవర్గ స్థాయి కార్యకర్తల సమావేశం నిర్వహించారు. అనంతరం ఎమ్మెల్యే మదన్‌రెడ్డి, బీఆర్ఎస్ అభ్యర్థి సునీతాలక్ష్మారెడ్డి విలేకరుల సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మదన్‌రెడ్డి మాట్లాడుతూ.. నర్సాపూర్ నియోజకవర్గంలో బీఆర్ఎస్ జెండానే ఎగురుతుందన్నారు. ఈ నెల 29న ఆర్థిక, వైద్యారోగ్య శాఖల మంత్రి తన్నీరు హరీశ్‌రావు ముఖ్య అతిథిగా నర్సాపూర్ నియోజకవర్గ స్థాయి కార్యకర్తల సమావేశం నిర్వహిస్తామన్నారు. సమావేశంలో ఎన్నికల ప్రచార కమిటీలను ప్రకటిస్తామని, ప్రచారంపై ప్రత్యేక ప్రణాళిక రూపొందిస్తామని తెలిపారు. సీఎం కేసీఆర్ నిర్ణయం మేరకు సునీతాలక్ష్మారెడ్డికి బీఫామ్ ఇచ్చారని, కేసీఆర్ నాపై పెట్టిన బాధ్యతను నెరవేరుస్తూ సునీతారెడ్డి విజయానికి కృషి చేస్తానన్నారు. బీఆర్ఎస్ పార్టీకి ప్రజల మద్దతు ఉన్నదని, సునీతాలక్ష్మారెడ్డి విజయం ఖాయమని వెల్లడించారు. కార్యకర్తలను కలుపుకొని సమన్వయంతో కలిసిమెలిసి ప్రచారం చేస్తామని, ఎలాంటి సందేహం లేదని, ఈ నెల 29 నుంచి ఎన్నికల శంఖారావాన్ని పూరిస్తామన్నారు.

### నమ్మకాన్ని నిలబెట్టుకుంటా : సునీతాలక్ష్మారెడ్డి

బీఆర్స్ కార్యకర్తలు, నాయకులను కలుపుకొని ఊరూరా ప్రచారం చేసి, మదన్‌రెడ్డి అన్న సహకారంతో విజయం సాధిస్తానని సునీతారెడ్డి అన్నారు. బీ-ఫామ్ అందజేసిన సీఎం కేసీఆర్, ఎమ్మెల్యే మదన్‌రెడ్డి, మంత్రులు కేటీఆర్, హరీశ్‌రావుకు ధన్యవాదాలు సునీతాలక్ష్మారెడ్డి తెలిపారు.

## అందరినీ కలుపుకుపోతా

శివ్వంపేట, అక్టోబర్ 27 : నర్సాపూర్ నియోజకవర్గంలో బీఆర్ఎస్ గెలుపు కోసం ప్రతిఒక్కరిని కలుపుకొనిపోతానని బీఆర్ఎస్ పార్టీ అభ్యర్థి వాకిటి సునీతాలక్ష్మారెడ్డి అన్నారు. శుక్రవారం శివ్వంపేట మండలంలోని ఉసిరికపల్లి గ్రామంలో ఆత్మీయ పలకరింపు కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా బీఆర్ఎస్ సీనియర్ నాయకులను కలసి ఆమె మాట్లాడారు. ఎమ్మెల్యే మదన్‌రెడ్డి సూచనలు, సలహాలతో పార్టీని మరింత ముందుకు తీసుకెళ్తానన్నారు. సీఎం కేసీఆర్ అమలు చేస్తున్న సంక్షేమ కార్యక్రమాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలని నాయకులకు సూచించారు. పార్టీలో ఏ వర్గాలు ఉండకుండా మనందరం కలసి సీఎం కేసీఆర్ వర్గంగా పనిచేయాలని సూచించారు. తాను ప్రతి నాయకుడితోపాటు కార్యకర్తకు సైతం అందుబాటులో ఉంటానన్నారు. కార్యక్రమంలో మెదక్ జిల్లా గ్రంథాలయ చైర్మన్ చంద్రాగౌడ్, జడ్పీటీసీ పబ్బా మహేశ్‌గుప్తా, పీఏసీఎస్ చైర్మన్ వెంకటరాంరెడ్డి, ఆత్మ కమిటీ చైర్మన్ గొర్రె వెంకట్‌రెడ్డి, బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు రమణాగౌడ్, బీఆర్‌టీయూ జిల్లా ప్రధాన కార్యదర్శి సిలువేరి వీరేశం, సర్పంచ్‌లు బాబూరావు, పత్రాల శ్రీనివాస్ గౌడ్, గైనిబైటి శ్రీనివాస్‌గౌడ్, ఎంపీటీసీ మర్రి సత్తిరెడ్డి, సీనియర్ నాయకులు కృష్ణారావు, శ్రీనివాస్‌గౌడ్, ముద్దగల్ల లక్ష్మీనర్సయ్య తదితరులు పాల్గొన్నారు.